క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం.. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి విప్లవాత్మక నిర్ణయాలతో ఒకవైపు అభివృద్ధి.. మరోవైపు సామాజిక న్యాయం చేస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పార్టీ స్థానిక కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో దేశానికే రోల్‌మాడల్‌గా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంత ఇంటి కల సాకారం అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో 15 మందితో కూడిన మంత్రివర్గంలో నలుగురు దళితులున్నారని, వారితోపాటు శాసనసభ స్పీకర్ సైతం దళితుడేనన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, నాయకులు సీహెచ్.నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, సింగపురం వెంకటయ్య, చింత ఎల్లయ్య, నీల గట్టయ్య, నాగరబోయిన శ్రీరాములు, రజాక్‌యాదవ్, కిషన్‌రాజ్, మంతెన ఇంద్రారెడ్డి, దుంపల సురేష్‌రెడ్డి, మాచర్ల కుమారస్వామి, బాబు, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన తానేదార్‌పల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బెలిదె వెంకన్న, మంతెన ఇంద్రారెడ్డి తదితరులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తానేదార్‌పల్లి పైలట్ గ్రామంగా ఎంపిక కావడం మా గ్రామస్తుల అదృష్టమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దుంపల పద్మారెడ్డి, సురేష్‌రెడ్డి, మాచర్ల కుమారస్వామి, గాదె సుధాకర్, ఆకుల కృష్ణంరాజు, చుక్క రమేష్, మహిపాల్‌రెడ్డి, శ్రీకాంత్, హరీష్, దయాకర్, రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



ఇళ్ల నిర్మాణానికి ముగ్గుపోస్తున్న నాయకులు

తరిగొప్పుల: ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇందిరమ్మ ఇల్లు అందుతుందని పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి అన్నారు. బుధవారం మండలంలోని జాలుబాయితండా, బొత్తలపర్రె గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ బ్యాంగి శివకుమార్, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జుల పోషిరెడ్డి, ఎర్రవెల్లి పోషయ్య, అల్పతి నాయక్, ఇంద్రారెడ్డి, అర్జుల అరుణ్‌రెడ్డి, ఎడ్ల నవీన్, వెంకటేష్, చెన్నూరి మహేందర్, దేవేందర్, జరుపుల రవి, చింతల దాసు, దామెర లూకా, దామెర జోసఫ్, రవీందర్‌రెడ్డి, ఏసోపు, మన్మోహన్‌రెడ్డి, రాజు, విజయ్ పాల్గొన్నారు.

చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న ఫొటో గ్రాఫర్లు

బచ్చన్నపేట: మండల కేంద్రానికి చెందిన ఫొటో గ్రాఫర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, బుధవారం ఫొటోగ్రాఫర్లు నరేష్‌ను పరామర్శించి రూ.12,250 సాయం అందజేశారు. సూత్రమే రమేష్, సదానందం, నీల కుమారస్వామి, మచ్చ సతీష్, శాంతయ్య, దశరథ, నర్సింహులు, ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే నరేష్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి పరామర్శించారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

● వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని స్థానికుల విజ్ఞప్తి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లి 6వ వార్డులో వరుసగా నాలుగు ఇనుప విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇనుప విద్యుత్ పోల్‌లతో ప్రమాదం పొంచి ఉంటుందని, వాటి స్థానంలో సిమెంట్ పోల్‌లు వేయాలని ఏళ్ల తరబడి విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నా స్థానికంగా పనిచేస్తున్న విద్యుత్ అధికారులు, సిబ్బందికి పట్టడం లేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ ఐటీఐ, పాఠశాలలకు వెళ్లే దారిలో వరుసగా నాలుగు విద్యుత్‌స్తంభాలు ఏళ్ల తరబడి దర్శనమిస్తున్నాయి. వాటిని మార్చాలని పలుమార్లు స్థానికులు కోరినా అధికారులు స్పందించడం లేదు. ప్రస్తుత వర్షాకాలంలో ఇనుప విద్యుత్ పోల్‌లతో ప్రమాదం పొంచి ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగాక చింతించే కన్నా సంబంధిత ఉన్నతాధికారులు ముందస్తుగా స్పందించాలని, ఇనుప స్తంభాలను తొలగించి సిమెంట్ పోల్‌లను వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.



శివునిపల్లి 6వ వార్డులో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాలు

మోడల్ స్కూల్‌లో చేరండి

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్‌లో చేరండి అని ఉపాధ్యాయులు పలు గ్రామాలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి అవగాహన కల్పిస్తున్నారు. బుధవారం మండలంలోని అశ్వరావుపల్లిలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి 6 నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి ఆదర్శ పాఠశాలలో ప్రవేశం పొందాలని కోరారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఇనిస్టిట్యూట్‌లో చదువుతున్న 8 మంది విద్యార్థులు ఇంటర్‌లో అడ్మిషన్ తీసుకున్నారు. ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ 6 నుంచి 10 తరగతుల వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు పాఠశాలలో నేరుగా విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఇంటర్ ప్రవేశాల కోసం విద్యార్థులు పాఠశాలలో లభించే ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, రిజర్వేషన్ల ప్రకారం సీట్లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ నెల 19 వరకు చివరి గడువని ఆసక్తిగల విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్‌కందగట్ల, మల్లం శ్రీధర్, కట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

● ఆర్డీఓ వెంకన్న



చిల్పూరు: రైతుల సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీఓ వెంకన్న

చిల్పూరు: భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందని ఆర్డీఓ వెంకన్న అన్నారు. లింగంపల్లి గ్రామంలోని రైతు వేదికలో బుధవారం ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి దరఖాస్తులను ఆయన స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, డీటీ సదానందం, ఆర్ఐ లోకేష్, సీనియర్ అసిస్టెంట్ కల్వల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి చుక్క లింగయ్య మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్ పాల్గొన్నారు.

సదస్సులు వినియోగించుకోండి

నర్మెట: భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని, మండలకేంద్రంలో నిర్వహించే నేటి సదస్సుతో సదస్సులు ముగుస్తాయని తహసీల్దార్ కలకుంట్ల వెంకట రామానుజా చార్యులు అన్నారు. గండిరామారంలో బుధవారం నిర్వహించిన సదస్సుకు 213 ఫిర్యాదులు అందాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో డీటీ కురికాల వేణు, సీనియర్ అసిస్టెంట్ కలాటి యాదయ్య, ఎమ్మార్ఐ సింగారం సాయిబాబ, జూనియర్ అసిస్టెంట్‌లు రాజ్‌కుమార్, బాలకృష్ణ, రాజశ్రీ, కవిత, వీఆర్ఏలు అబ్బయ్య, రాజు, ఐలయ్య ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పుల: గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు ఉపయోగపడుతాయని తహసీల్దార్ మొగుళ్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని అక్కరాజుపల్లిలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 53 మంది రైతులు భూ సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో డీటీ మందాడపు రామారావు,ఆర్ఐ ఆంధ్రయ్య, సిబ్బంది సత్యనారాయణ, సర్వేయర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు చేసుకోవాలి

బచ్చన్నపేట: రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఫణికిషోర్ కోరారు. మండలంలోని చిన్నరామన్‌చర్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. డీటీ స్రవంతి, ఎంఆర్ఐ కృష్ణవంశీ, ఏఆర్ఐ మున్వర్, జూనియర్ అసిస్టెంట్ యాకయ్య, సర్వేయర్ నర్మద, రజిత, గంగా స్వప్న పాల్గొన్నారు.

భూ సమస్యలపై 564 దరఖాస్తులు

పాలకుర్తి టౌన్: రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులు బుధవారం ఏడో రోజుకు చేరాయి. కాగా, పాలకుర్తి, బమ్మెర గ్రామాల్లో జరిగిన సదస్సులో వివిధ భూ సమస్యలపై 564 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారని నాయబ్ తహసీల్దార్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆర్ఐ రాకేష్, రెవెన్యూ సిబ్బంది యాదగిరి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

దేవరుప్పుల: భూభారతితో భూసమస్యలు పరిష్కారం అయ్యే అవకాశాలు వచ్చాయని తహసీల్దార్ ఆడెపు అండాళ్ అన్నారు. మండలంలోని ధర్మపురం భూభారతి రెవెన్యూ సదస్సులో 53 దరఖాస్తులు స్వీకరించారు.

పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి

● డీఈఓ భోజన్న

జనగామ రూరల్/లింగాలఘణపురం/తరిగొప్పుల/చిల్పూరు/బచ్చన్నపేట/జనగామ రూరల్/దేవరుప్పుల: పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని డీఈఓ భోజన్న సూచించారు. బుధవారం లింగాలఘణపురం, జనగామ మండలాల్లోని పాఠశాలల ఉపాధ్యాయులు, శానిటేషన్ సిబ్బందికి నెల్లుట్ల, ఓబుల్‌కేశ్వపూర్, పెద్దపహాడ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా మరుగుదొడ్లు, పాఠశాల తరగతి గదులు, పరిసరాలు, చెట్ల కింద శుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో నీరు నిల్వకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ విష్ణుమూర్తిలు, హెచ్‌ఎంలు, ఆర్‌పీలు, ఆయా పాఠశాలల శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జనగామ రూరల్: ఉపాధ్యాయుడికి సూచనలు ఇస్తున్న డీఈఓ భోజన్న

అలాగే తరిగొప్పుల విద్యావనరుల కేంద్రంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ నెల్లుట్ల జానకి మాట్లాడారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం బానోత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. చిల్పూరు మండలం చిన్నపెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ గోవర్దన్ మాట్లాడారు. హెచ్‌ఎం సంపత్‌కుమార్, అశోక్ పాల్గొన్నారు. కాగా, బచ్చన్నపేటలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మాస్టర్ అనిల్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జనగామ పట్టణంలోని ధర్మకంచ మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ గురిజాల శంకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్ రవి, సీఆర్‌పీ హరిత తదితరులు పాల్గొన్నారు. దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం హైస్కూల్‌లో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ జి.కళావతి, కాంప్లెక్స్ హెచ్‌ఎం బి. రాజేంద్ర కుమార్, ఆర్పీలు జేజి కీర్తి, కె దేవేంద్ర, ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థానికులు సహకరిస్తే త్వరలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు

● ఎంపీ కావ్య



మాట్లాడుతున్న ఎంపీ కడియం కావ్య

చిల్పూరు: జాతీయ రహదారిలో ఐదు చోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి స్థానికులు సహకరిస్తే త్వరలో పనులు మొదలు పెట్టడం జరుగుతుందని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. చిన్నపెండ్యాల గ్రామంలో బుధవారం రాత్రి గజ్జెల దామోధర్ నివాసంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి ఎంపీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంతకుముందు జాతీయ రహదారిలోని రఘునాథపల్లి మండలం నిడిగొండ, స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఛాగల్లు, స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు మండలం చిన్నపెండ్యాల, ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామాల బస్ స్టేజీల సమీపంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటుకు ఆర్‌అండ్‌బీ, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి స్థల పరిశీలించారు. చిన్నపెండ్యాల గ్రామ బస్ స్టేజీ జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య, నాయకులు మామిడాల లింగారెడ్డి, సమ్మయ్య, నీల రాజు, బొమ్మిశెట్టి బాలరాజు, షకీల్, పొన్నంమ శ్రీను, ఇల్లందుల యాదగిరి, యాదవరెడ్డి, సంపత్, హరిబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో చిన్నారులను చేర్పించండి



పాలకుర్తి: గూడూరులో చిన్నారులకు స్వాగతం పలుకుతున్న టీచర్లు



దేవరుప్పుల: పెద్దమడూరులో ర్యాలీ తీస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు

పాలకుర్తి/తరిగొప్పుల/బచ్చన్నపేట/రఘునాథపల్లి/దేవరుప్పుల/పాలకుర్తిటౌన్/జఫర్‌గఢ్: తల్లిదండ్రులు రెండున్నర ఏళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు కోరారు. బుధవారం పలు గ్రామాల్లో అంగన్‌వాడీల ఆధ్వర్యంలో అమ్మమాట, అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఎగ్‌బిర్యానిని వడ్డించారు. ఆయా కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీ

జనగామ రూరల్: జిల్లా కేంద్రం, స్టేషన్‌ఘన్‌పూర్ శివునిపల్లిలోని ఫర్టిలైజర్ షాపుల్లో బుధవారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్‌బోర్డు, విత్తనాలు, ఎరువుల రికార్డులు పరిశీలించారు. స్టేషన్ ఘన్‌పూర్‌లోని ఓ ఫర్టిలైజర్ షాపులో రికార్డుల తనిఖీలో ప్రిన్సిపుల్ సర్టిఫికేట్ లేదని విజిలెన్స్ ఎస్సై రాకేష్ తెలిపారు. ప్రస్తుత ఏడాదికి పునరుద్దరించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పట్టణంలోని జేకేఎస్ షాపులో రికార్డుల తనిఖీ చేపట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు విత్తనాలు, ఎరువులు విక్రయించాలని సూచించారు.



పట్టణంలోని షాపులో రికార్డులు తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

జీపీ ట్రాక్టర్ల నిర్వహణ చేయలేం

కొడకండ్ల: ఆర్థిక భారంతో కూడిన గ్రామ పంచాయతీల ట్రాక్టర్ల నిర్వహణ తమ వల్ల కాదంటూ జీపీ కార్యదర్శులు చేతులెత్తేశారు. గ్రామాల్లో పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్లను నిర్వహించడం తమకెంతో ఆర్థిక భారంగా మారిందని ఈ భారాన్ని మోయలేమంటూ బుధవారం మండలంలోని పంచాయతీల కార్యదర్శులు ఎంపీడీఓ నాగేశ్వాద్రి సూరి, ఎంపీఓ ఇందిరలకు వినతిపత్రం సమర్పించి ట్రాక్టర్‌ల తాళాలను అప్పగించారు. మండలంలోని వివిధ గ్రామాల జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ల తాళాల అప్పగింత

నర్మెట: పంచాయతీ కార్యదర్శుల నిరసనలో భాగంగా చెత్త సేకరణకోసం గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం అందించిన టాక్టర్ల తాళం చెవులను కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శుల మండల సంఘం అధ్యక్షుడు దామెర వంశి ఆధ్వర్యంలో 13 మంది కార్యదర్శులు జూనియర్ అసిస్టెంట్ చిప్ప రవీందర్‌కు బుధవారం తాళాలు అందించారు. భవాని, సుజాత, రిజ్వాన్, శ్రీకాంత్, అనిల్ రెడ్డి, యాకూబ్, గణేష్, నరేష్, మల్లేష్, చలపతి పాల్గొన్నారు.



నర్మెట: తాళం చెవులను అందజేస్తున్న కార్యదర్శులు

దేవరుప్పులలో..

దేవరుప్పుల: గ్రామ పంచాయతీలకు చెందిన ట్రాక్టర్‌ల నిర్వహణ ఆర్థిక భారం మాకొద్దని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జేఏసీ కన్వీనర్ అమరేందర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎంపీఓ సురేష్‌కుమార్‌కు పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ తాళాలు అప్పగించి నిరసన తెలిపారు. టీపీఎస్ కో కన్వీనర్ శ్రీకాంత్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్లకార్డులతో కేసీఆర్‌కు మద్దతు



తరిగొప్పుల: ప్లకార్డులతో కేసీఆర్‌కు మద్దతు తెలుపుతున్న నాయకులు

తరిగొప్పుల/బచ్చన్నపేట: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీజీ ఘోష్ కమిషన్ విచారణకు మాజీ సీఎం కేసీఆర్ బుధవారం బయలుదేరి వెళ్లగా ఆయనకు మద్దతుగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ మండల నాయకులు హైదరాబాద్‌లోని బీఆర్కే భవనంలో ప్లకార్డులతో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందన్నారు. సంక్షేమ పథకాలు అమలుచేయలేక సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును ముందుకు తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అర్జుల సంపత్‌రెడ్డి, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీరెడ్డి జార్జ్‌రెడ్డి, భూక్య జుంలాల్‌నాయక్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, మల్యాల సుధీర్,వంగ రామరాజు, సుంకరి రాజయ్య పాల్గొన్నారు. అలాగే బచ్చన్నపేట నుంచి నాయకులు ఇర్రి రమణారెడ్డి, గంధమల్ల నరేందర్, ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, కనుకయ్య తదితరులు హైదరాబాద్‌కు తరలివెళ్లి అసెంబ్లీ ఎదుట ప్లకార్డులతో కేసీఆర్‌కు మద్దతు తెలిపారు.


'ప్రజలను పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్ కుట్ర'

దేవరుప్పుల: ప్రజాపాలన పేరిట అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రజలను పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం కుట్రలు చేస్తుందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రామిరెడ్డి అన్నారు. హైదరాబాద్ బీఆర్‌కే భవన్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు విషయమైన కేసీఆర్‌ను విచారణకు పిలిచిన తరుణంలో మండల నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు.

పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి

దేవరుప్పుల: ప్రజాపాలనలో ఇంటింటా అందుతున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ వైభవం కోసం పాటుపడుదామని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఉమ్మడి జిల్లా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ లకావత్ ధన్వంతి అన్నారు. బుధవారం నూతనంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్ దంపతులకు మండల కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల సురేష్‌బాబు, రామచంద్రు, భాస్కర్, రాజేందర్, నర్సింహ పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



శ్రీనివాస్

చిల్పూరు: మండల కేంద్రంలో గొర్రెలు, మేకల పెంపకం దారుల సమావేశం నిర్వహించి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దోకి శ్రీనివాస్ (చిల్పూరు), ఉపాధ్యక్షుడిగా గుంటి భీమయ్య (చిన్నపెండ్యాల), ప్రధానకార్యదర్శిగా ఆవుల ప్ర భాకర్ (లింగంపల్లి), కోశాధికారిగా దాసరి కుమారస్వామి (పల్లగుట్ట), సహాయ కార్యదర్శిగా వడి కుమారస్వామి (చిల్పూరు) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గొర్రెలు మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

పీసీసీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎంను కలిసిన ఝాన్సీరెడ్డి, యశస్వినిరెడ్డి



పాలకుర్తి టౌన్: టీపీసీసీ ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి నివాసాల్లో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి కాంగ్రెస్‌పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

చిల్పూరు: నష్కల్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకుడు శాగంటి మణి తదితరులు బుధవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ నాగరి ప్రీతంను హైదరాబాద్‌లోని ఆయన నివాసంతో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి అంశాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ యువతకు విద్య, ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు మణి తెలిపారు.

సమస్యల పరిష్కారానికి పాటుపడాలి

బచ్చన్నపేట: జీపీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అన్ని సంఘాలు ఏకమై పాటుపడాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల నర్సింహులు అన్నారు. బుధవారం జీపీ ఎంప్లాయీస్ యూనైటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిని పలువురు కలిసిన అనంతరం ఆయన మాట్లాడారు. అన్ని సంఘాల నాయకులు ఒకే గొడుగు కిందకు వచ్చి జేఏసీగా ఏర్పడినప్పుడే ప్రభుత్వాలు దిగి వస్తాయన్నారు. సంఘాల ఏకం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నర్సింహులును మండల నాయకులు శాలువాలతో సన్మానించారు.

సంక్షిప్త సమాచారం

'స్థానికం'లో గెలుపునకు పనిచేయాలి

కొడకండ్ల: ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్‌లు పిలుపునిచ్చారు. బుధవారం రామవరం గ్రామంలో పెంతల సురేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ స్థాయి సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



రఘునాథపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండలంలోని కంచనపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం శ్వేత అన్నారు. బుధవారం ప్రత్యేక వాహనం ద్వారా గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేసి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఖాజా ఫరీదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

జఫర్‌గఢ్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో నాయకులు, రైతులు బుధవారం తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శంకరయ్యకు అందజేశారు. నక్క యాకయ్య, కాట సుధాకర్, ఎండీ శంషోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

బచ్చన్నపేట: బండనాగారం గ్రామానికి చెందిన సిద్దిని స్వప్న మృతి చెందింది. కాగా, బుధవారం బాధిత కుటుంబ సభ్యులను సిద్దేశ్వరాలయ కమిటీ మాజీ చైర్మన్ చల్ల సురేందర్‌రెడ్డి పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు.

కరపత్రాల ఆవిష్కరణ

చిల్పూరు: భూమాత రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను బుధవారం వరంగల్ ఎంపీ కడియం కావ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైతుల ఇబ్బందులు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు భూమాత రైతు సంక్షేమ సంఘం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సమ్మయ్య యాదవ్, సాదం గట్టయ్య, వంచ భగవాన్‌రెడ్డి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సాయం

రఘునాథపల్లి: మండలగూడెం మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ సీనియర్‌నాయకుడు పిట్టల నరేందర్ బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో రూ. 52,500 జమ చేసి కుటుంబ సభ్యులకు అందజేశారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు చింతల బాలకృష్ణ, గాదె సిద్దేశ్వర్, సుదర్శనం, శ్రీశైలం, ఆకుల శ్రీనివాస్, తోట నరేష్, ఆరేళ్ల శ్రీధర్, కొత్తపల్లి మోహన్, కండ్లకోల రాజు, రమేష్, హరినాథ్, అంజనేయులు, భాస్కర్, నాగరాజు, యాకుబ్ తదితరులు ఉన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

పాలకుర్తి టౌన్: పాలకుర్తి సర్కిల్ పరిధిలో ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఐ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం సీఐ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న సీఐ మహేందర్‌రెడ్డి సర్కిల్ పరిధిలోని పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్సైలతో నేర సమీక్ష చివరి సమావేశం నిర్వహించారు.

ఆయిల్ పామ్‌తో బహుళ ప్రయోజనాలు

దేవరుప్పుల: కొద్దిపాటి నీటి వసతి ఉన్న భూముల్లో ఆయిల్ పామ్ సాగుతో రైతులకు బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ హరికృష్ణ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఈదునూరి వెంకట్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఉద్యానవన శాఖ, తెలంగాణ ఆయిల్‌ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో తలపెట్టిన ప్లాంటేషన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇన్‌చార్జ్ శంకర్, రైతులు పాల్గొన్నారు.